ఆర్టీసీ ఉద్యోగులకు వెంటనే బకాయిలు చెల్లించాలి

ఇ.యు. రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

విశాలాంధ్ర – విశాఖ: ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలలో 2017 పీఆర్సీ బకాయిలు, మూడు సంవత్సరాలకు సంబంధించిన 45 రోజుల లీవ్ ఎన్ క్యాష్ మెంటు, 2022 జనవరికి సంబందించిన డిఏ 18 నెలలు బకాయిలు, పెండింగ్ ఉన్న మెడికల్ బిల్లులు, ఓటీ అలవెన్సులు, నైట్ ఔట్ అలవెన్సులు ఇవ్వాలని ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీజేఏసీ అమరావతి స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కౌన్సిల్ సమావేశం పాడేరు బస్టాండ్ పరిసరాలలో జిల్లా కార్యదర్శి జె.ఆర్. సిహెచ్.బాబు (చందు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పలిశెట్టి మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంగ్త్ వల్ల చాలా మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అలాగే గత 17 నెలలుగా పెండింగ్ లో ఉన్న సస్పెన్షన్ కేసులు, అప్పీళ్లు లిబరల్ గా పరిష్కరించాలని అధికార్లుకు ఇప్పటికే ఎం.డి. ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ఈ కేసులను పది రోజుల్లో పరిష్కరించేందుకు సంబంధించిన గైడ్ లైన్స్ కూడా ఇచ్చేందుకు ఎం.డి. హామీ ఇచ్చారని దామోదరరావు తెలిపారు. ఇ.యు. స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగుల విలీనానికి ముందున్న విద్యార్హతల మేరకు పదోన్నతులు ఇచ్చేందుకు కూడా ఎం.డి. అంగీకరించారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు త్వరలో రాబోతున్నాయని అన్నారు. పాడేరు డిపోకి కొత్త బస్సులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఇతర యూనియన్ల నుండి ఐదుగురు సభ్యులు ఇ.యు. లో చేరారు. కార్యక్రమంలో విజయనగరం జోన్ జోనల్ అధ్యక్షులు కె.జె.శుభాకర్, జోనల్ కార్యదర్శి బాసూరి కృష్ణమూర్తి, జోనల్ కోశాధికారి జి.తాతాలు, విశాఖ జిల్లా అధ్యక్షులు కె.ఎస్.ఎస్.మూర్తి, పాడేరు జిల్లా అధ్యక్షులు ఎస్.కె.వల్లి, కార్యదర్శి చందు, పాడేరు డిపో నాయకులు యు.తవిటయ్య, ఎస్.రామారావు, ఆర్.ఆర్.రావు, ఎస్.పి.రావు, మహిళా నాయకురాళ్లు ఉషశ్రీ, సువర్ణతోపాటు అధిక సంఖ్యలో మహిళలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

8న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – నర్సీపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 8వ తేదీన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను విజయ వంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. ఉక్కు ఉద్యమం 1000 రోజులవుతున్న సందర్భంగా మరొకసారి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలనే ఉద్దేశంతో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బందుకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలతోనే దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ నిరుద్యోగ యువతకి ఉపాధి లభిస్తుందన్నారు. కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు దొర, రవి అప్పారావు, ఏఐవైఎఫ్ నాయకులు రాధకృష్ణ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గీతాకృష్ణ, డీవైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్ గోడపత్రికను వేపగుంట జీవీఎంసీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాంబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.శ్రీను, యు.నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పోరాటాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. మరో వెయ్యి రోజులు అయినా సరే పోరాటాన్ని విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయుడు, జీవన్, చరణ్, నితిన్, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసమా...వ్యాపారుల కోసమా...?

అధికారుల మౌనం ఎందుకో...?

విశాలాంధ్ర – అరకులోయ: ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయలో పర్యాటకులు, పాదచారులు నడిచేందుకు ప్రభుత్వం నిర్మించిన ఫుట్‌పాత్‌లు అన్యాక్రాంతం అవుతున్నాయి. అరకు లోయ పర్యాటక కేంద్రం కావడంతో నిత్యం వందలాది వాహనాలు వస్తు వెళ్తుంటాయి. అసలే ఇరుకైన అరకు రోడ్‌లో వాహనాలు రద్దీ వలన పాదచారులు అనేక అగచాట్లు పడడమే కాకుండా ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. దీంతో ప్రభుత్వం అరకులోయలో ప్రత్యేకంగా ఫుట్ పాత్ లు నిర్మించింది. అరకులోయ ఏటీఎం నుండి సెరికల్చర్ కార్యాలయం వరకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లో నడిచేందుకు వీలు లేకుండా వ్యాపారస్తులు ఫుట్ పాత్‌లు ఆక్రమించేశారు. అయినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పర్యాటకులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆక్రమణకు గురైతే పాదచారులు ఏ విధంగా నడవాలని ప్రధాన రహదారిపై నడిచి ప్రమాదాన్ని కొనితెచ్చుకోవాలా..? అని ఆ ప్రాంత ప్రజలు, సందర్శకులు గగ్గోలు పెడుతున్నారు. నవంబర్, డిసెంబర్, జనవరి నెలలో నిత్యం రద్దీగా ఉండే అరకులోయ పట్టణ కేంద్రంలో ఫుట్ పాత్‌లు ఆక్రమణకు గురై రహదారి ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడే అవకాశం ఉంది. ప్రభుత్వం ఒక లక్ష్యంతో రహదారి అభివృద్ధిని చేపడుతూ కోట్లాది రూపాయలతో పాదచారుల కోసం ఈ ఫుట్ పాత్‌లు ఏర్పాటు చేస్తే, ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చకుండా చేస్తున్నారు ఆక్రమణదారులు. ప్రధానంగా పట్టించుకోవలసిన పంచాయితీ, రెవిన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎక్కువగా రెవిన్యూ కార్యాలయం పరిసరాల ప్రాంతంలోనే పూర్తిస్థాయి ఆక్రమణకు గురైనా ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని పర్యాటకులు అంటున్నారు. ఇప్పటికైనా పాడేరు ఐటీడీఏ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఫుట్ పాత్ ఆక్రమణ లను అరికట్టాలని, పాదాచారులు నడిచేందుకు వీలుగా చర్యలు చేపట్టాలని, రహదారి ప్రమాదాల నివారణకు అడ్డకట్టు వేయాలని పర్యాటకులు, ఈ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

995వ రోజుకు ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్షలు 995వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ట్రాఫిక్, ఎం.ఎం.డి, కనస్ట్రక్షన్ తదితర విభాగాల కార్మికులు పాల్గొన్నారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం పోరాడుతున్న కార్మిక లోకానికి మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌పైన కేంద్ర ప్రభుత్వ చర్యలను వైసీపీ ప్రభుత్వం ఖండించాలని కోరారు. ఈ దీక్షలో పోరాట కమిటి ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

స్పందనకు విశేష స్పందన

విశాలాంధ్ర – అనంతగిరి: మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందనకు విశేష స్పందన లభించింది. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్‌తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరయ్యారు. అధిక శాతం డీఆర్డీఏ, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు మాట్లాడుతూ అధికారులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ఫిర్యాదులు వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమానికి మొత్తంగా 450 వినతలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహర్షిత్, ఎంపీపీ శెట్టి నీలవేణి, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం

విశాలాంధ్ర – కోటవురట్ల: రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు ద్వారా నే సాధ్యమని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు అనిత అన్నారు.శుక్రవారం చౌడువాడ గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి మహిళలు, వృద్దులను రైతులు, యువతిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసి చంద్రబాబు ని అధికారంలోకి తీసుకురావడం ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందాన్నారు. ఈ జగన్ రెడ్డి హత్యలు, మానభంగాలు, భూదోపిడీలు, అక్రమ కేసులు తో పాలన చేస్తున్నాడని విమర్శించారు.ప్రజలంతా చంద్రబాబు ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసినాయుడు, జానకి శ్రీను,చిట్టిబాబు, వెంకటేష్, అబద్దం, భాస్కరరావు, సుంకర బాబ్జి, తిరుమలరావు, సూర్య ప్రకాష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వరి పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర – వి.మాడుగుల: మాడుగుల మండలం కింతలి వల్లాపురం గ్రామంలోని వరి పొలాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి ఎం.వాసుదేవ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుముడత పురుగు ఆశించినట్లు గుర్తించామన్నారు. ఆకుముడత పురుగు తీవ్రతను బట్టి క్రిమిసంహారక మందును ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే సిబ్బంది వై.కళ్యాణ్‌కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జేసీ పర్యటన

విశాలాంధ్ర – యస్.రాయవరం: మండలంలోని పలు గ్రామాల్లో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పర్యటించారు. శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని రేవు పోలవరం గ్రామంలో నిర్మాణం అవుతున్న పాఠశాల భవనం సమస్యపై స్పందనలో ఫిర్యాదు మేరకు ఆమె ఆ ప్రదేశాన్ని సందర్శించారు. స్థానిక రెవెన్యూ అధికారులను ఆ స్థలం సమస్య రికార్డులు వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయకుమార్, డిప్యూటీ తహసిల్దార్ శ్యామ్, ఆర్ఐ వినయ్, సర్పంచ్ మల్లె లోవ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర – నర్సీపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదింపాలని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. నర్సీపట్నం బ్యాంక్ కాలనీ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ ఈ జిల్లాలో నర్సీపట్నం, పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల నుండి వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తుల్ని కలుపుకొని పోటీ చేయడానికి రాష్ట్ర సమితి సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే ఈ రెండు నియోజకవర్గాల్లో కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చిలక పలుకులు పలికి నేటికీ రాష్ట్ర విభజన హామీలు లేవని, ప్రత్యేక హోదా లేదని, రాష్ట్రానికి ఎటువంటి హామీలు నెరవేర్చకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి సాధిస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి నేటి వరకు నోరు మెదపలేదన్నారు.

ఎటువంటి అభివృద్ధి పనులు లేకుండా ప్రభుత్వ ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెడుతూ విద్యుత్ ఛార్జీలు దఫదపాలుగా పెంచుతుందన్నారు. ఈ దుర్మార్గమైన పాలన ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ, వియ్యపు రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్ట పరిహారం ప్రకటించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర – కె.కోటపాడు: వర్షాలు లేక పంటలు ఎండిపోయి తీవ్ర కరువు పరిస్థితులు కనిపిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు విమర్శించారు. శుక్రవారం మండలంలోని దాలి వలస, మర్రి వలస, కింతాడ, కె.సంతపాలెం గ్రామాల్లో సీపీఐ నాయకులతో కలిసి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ఖరీఫ్‌లో వరి నాట్లు వేశారని, వర్షాలు కోసం ఎదురు చూడటం, చెరువుల్లో చుక్క నీరు లేకపోవడంతో కళ్ల ముందే వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. 80 లక్షల ఎకరాలకు సాగునీరు, 35 వేల గ్రామాలకు త్రాగునీరు అందించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను ఈ ప్రభుత్వం మూలన పడేసిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరువు విలయతాండవం చేస్తుంటే రాయలసీమలో కొన్ని మండలాలు కరువు ప్రాంతాలుగా ప్రకటించి చేతులు దులుపుకుందని, ఉత్తరాంధ్రలో ఒక్క మండలం కూడా కనిపించలేదా ఈ గుడ్డి ప్రభుత్వానికి అని తీవ్రంగా విమర్శించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడి బాబు, రెడ్డి అప్పల నాయుడు, ఇల్లాకు రాము, దమ్ము ముత్యాల నాయుడు, సీమునిరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

67వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర – నక్కపల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 67వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు శుక్రవారం స్థానిక హెటిరో క్రీడా ప్రాంగణంలో, హైస్కూలు ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా విద్యా శాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ , అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు, వైసీపీ నాయకులు వీసం రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోట నగేష్, టి.డి.పి. సీనియర్ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, సబ్ రిజస్ట్రార్ గౌసేయా బేగం తదితరులు రిబ్బన్ కటింగ్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు.

హాకీ క్రీడకు సంబంధించిన ప్రతిజ్ఞను క్రీడాకారులచే హెచ్ఎం కోడి శ్రీనివాసరావు చేయించారు. అనంతరం హాకీ క్రీడను ప్రోత్సహిస్తున్న బలిరెడ్డి సూరిబాబు, కొల్నాటి తాతాజీలను వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎం.నాగేశ్వరరావు, మాజీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎ.శేఖర్. కె.ఎం.నాయుడు, ఉమ్మడి జిల్లాల గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీలను దూరంగా తరలించాలి

విశాలాంధ్ర – పరవాడ: ఫార్మా కంపెనీలను గ్రామాలకు దూరంగా తరలించాలని లేదా చుట్టూ ఆరు కిలోమీటర్ల పరిధిలో గల నివాస ప్రజలం దరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పరవాడ తహశీల్దారుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లా డుతూ పరవాడ ప్రాంతంలో నెలకొల్పిన ఫార్మా కంపెనీలు విపరీతమైన కాలుష్యం వెదజల్లుతుం డటంతో ఫార్మాసిటీ చుట్టూ ఉన్న 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా సాగిస్తున్న రైతులు, ప్రజలకు ఈ కాలుష్యం తీవ్ర నష్టం కగిగిస్తో ందన్నారు. ఫార్మా కంపెనీల నిర్మాణ అనుమతులను పున: సమీక్ష చేసి జనావాసాలకు దూరంగా తరలించాలన్నారు. 6 కిలోమీటర్ల పరిధిలో గల గ్రామాల్లో గాలి నాణ్యతను కొలిచే యంత్రాలను ఏర్పాటు చేయించి రోజువారీగా నివేదికలు పరిశీలి ంచాలని కోరారు. పరిశ్రమలను తరలించే వరకు కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ప్రతి కుటుంబానికి రూ.10వేలు చొప్పున జీవనోపాధి చెల్లించాలన్నారు.

గీతంలో యూత్ కాన్‌క్లేవ్-2023 ప్రారంభం

విశాలాంధ్ర – మధురవాడ: భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగంకు అనుబంధంగా గల సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు (సెర్బ్), ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యువ సమ్మేళనం "యూత్ కాన్‌క్లేవ్ - 2023"ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా శుక్రవారం ప్రారంభమైంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఛైర్మన్ అతుల్‌భట్ట మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణల ద్వారా దేశ ఆర్థిక పురోభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఉక్కు పరిశ్రమలలో సివిల్ నుంచి ఐటి వరకు వివిధ ఇంజనీరింగ్ విభాగాల అవసరం ఉంటుందని ఈ కారణంగా గ్రీన్ స్టీల్ నినాధంతో ఉక్కు పరిశ్రమలలో విద్యుత్తు వినియోగం నుంచి నీటి వనరుల వాడకం వరకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి నిలిపామన్నారు. కార్యక్రమంలో ఐఐటి తిరుపతి డైరక్టర్ ప్రొఫెసర్ కె.ఎస్.సత్యనారాయణ, ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ (ఐ.ఎన్.ఎ.ఇ) జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఇంద్రనీల్ మన్నా, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ్, ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, గీతం రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహా పడావ్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: నవంబర్ 27, 28 తేదీలలో జరిగే మహా పడావ్‌ను విజవంతం చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం శ్రామిక సదన్‌లో కరపత్రం ఆవిష్కరించారు. సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ ఎ.బాలకృష్ణ, కో కన్వీనర్ బాలు గాడి, జిల్లా కమిటీ నాయకులు వై.ఎన్.భద్రం, ఐ.ఆర్.గంగాధర్, రెడ్డిపల్లి అప్పల రాజు, కోరుబిల్లి శంక ర్రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కన్వీనర్ ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహాపడావ్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా ప్రజానీకం పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తమ నిరసనను వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కో కన్వీనర్ బాలు గాడి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ఇటు రైతాంగం అటు కార్మిక రంగం పూర్తిగా దెబ్బతిని నానా అవస్థలు పడుతుంటే ఇవేవీ పట్టనట్లు ప్రభుత్వ సంస్థలను, వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ గుత్తేదారుగా కార్పొరేట్లకు అంటగట్టడం మానుకోవాలన్నారు. జిల్లా కమిటీ నాయకులు వై.ఎన్ భద్రం మాట్లాడుతూ ఇటు వ్యవసాయ రంగాన్ని అటు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే స్టీల్ ప్లాంట్ లాంటి యూనిట్స్‌ను కార్పొరేట్లకు అమ్మేసి అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నాయన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర – సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని కేంద్ర జాయింట్ సెక్రటరీ ఫైనాన్స్ అడ్వైజర్ రిచా మిశ్రా, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్..వి.వి.సూర్య ప్రతాప్, సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, ఏపి ఈ.పి.డి. సి.ఎల్. సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాథ్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి కార్య నిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పూల దండలు వేసి ఘన స్వాగతం పలికారు. ఆలయ పర్యవేక్షలు వెంకట రమణ రమణ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో గోపాలపట్నం ఎలక్ట్రిసిటీ డీఈ, ఏఈ తదితరులు ఉన్నారు.

ఉమ్మలాడలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర – మునగపాక: ఉమ్మాలాడ గ్రామంలో సమస్యలతో సతమతమవుతున్నామని వెంటనే సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. గత నెలరోజులుగా మంచినీటికి, పారిశుద్యం లోపించిందని, వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సెక్రటరీ, గ్రామ కార్యదర్శి విధులు సరిగా నిర్వర్తించకపోవడం వల్ల గ్రామంలో సమస్యలన్నీ పేరుకుపోయాయని అన్నారు. ఈ సమస్యలను జనసేన పార్టీ నాయకులు గ్రామంలో పంచాయతీ పాలక వర్గానికి, సచివాలయం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొల్లేటి ఆనంద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పల్లి నర్సింగరావు, కోశాధికారి ముల్లేటి పవన్ పాల్గొన్నారు

గంజాయితో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర – గొలుగొండ: గొలుగొండ మండలం కృష్ణదేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.ఉపేంద్ర తెలిపారు. ప్రకాశం జిల్లా కందిమల్ల లక్ష్మీ నర్స్ (74) ఎనిమిది కేజీల గంజాయితో పట్టుబడ్డాడని దీంతో ఆ వ్యక్తిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

అంతర్ల మినీ అంగన్వాడి కార్యకర్త మృతి

విశాలాంధ్ర – చింతపల్లి: మండలంలోని అంతర్ల గ్రామంలో మినీ అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న కవడం లింగేశ్వరి (38) శుక్రవారం ఉదయం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన లింగేశ్వరి గత రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విశాఖలోని కింగ్ జార్జి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఐసిడిఎస్ సిడిపిఓ రమణీ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మృతి చెందిన లింగేశ్వరి పార్థివ దేహాన్ని సందర్శించి, ఆ కుటుంబాన్ని వరామర్శించారు.

టీడీపీ కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర – పాయకరావుపేట: పట్టణంలోని 70, 74, 75 వ బూత్‌ల్లో టీడీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, చిరుకూరి పేర్రాజు, దువ్వ శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, పిన్నింటి సూరిబాబు, రాజాన ఆది, గంపల రాజు తదితరులు పాల్గొన్నారు.

ధనియాలవీధిలో అన్న సమారాధన

విశాలాంధ్ర – ఆనందపురం: మండలంలోని ఆనంద పురం గ్రామ పంచాయతీ పరిధిలో జై దుర్గ భవాని దసరా మహోత్సవాల సందర్భంగా ధనియాల వీధిలో అమ్మవారి సన్నిధిలో శుక్రవారం జై దుర్గ భవాని యువసేన సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. సుమారు 2000 మంది భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో జై దుర్గ భవాని యువజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ

విశాలాంధ్ర – పద్మనాభం: మండలంలోని తుని వలస గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నరసాపురం గ్రామంలో రీసు రాము, రీసు బంగారయ్యలకు చెందిన రెండు ఇళ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో కుటుంబ సభ్యులు కట్టుబాటులతో మిగిలారు. రాము ఇంట్లో తులం బంగారం 50000 నగదు. బంగారయ్య ఇంట్లో అరతులం బంగారం లక్ష రూపాయలు నగదు కాలి పోయాయి. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు తెలుగుదేశం భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు కుటుంబ సభ్యులను పరా మర్శించి బియ్యం నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కోరాడ రమణ, మాజీ జెడ్పీటీసీ కె.దామోదర్‌రావు, మాజీ సర్పంచ్ ఆర్‌పిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర

విశాలాంధ్ర – జి.మాడుగుల: మండలంలో సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావుకి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. చిన్న కొత్తూరు గ్రామంలో రోడ్ సౌకర్యం కల్పించాలని, నిరు ద్యోగుల నుంచి మత్స్యరాస నారాయణ రాజు చిన్నారావ్ స్పెషల్ డీఎస్సీ ఏర్పాటు చేయాలని అన్నారు. గిరిజన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కే.దేవి నాయుడు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పల నరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిలో సురేంద్ర, సీపీఎం మండల కార్యదర్శి సాగిన ధర్మాన్న పడాల్, మండల నాయకులు వనుగు సన్యాసి దొర, వంజారి పిన్నమనాయుడు, సత్తిబాబు, నాగభూషణం, చిన్నబ్బాయి, సీతమ్మ పాల్గొన్నారు.

15 తులాలు బంగారం చోరీ

చాకచక్యంగా పట్టుకున్న పెందుర్తి క్రైమ్ పోలీసులు

విశాలాంధ్ర - పెందుర్తి: దూరపు ప్రయాణానికి వెళ్తున్నాము .. ఇంట్లో ఉంటే బంగారు వస్తువులు పోతాయని భావించిన ఓ మహిళ బంధువుల ఇంటిలో ఉంచేందుకు ఆటోలో తీసుకెళుతుండగా హ్యాండ్ బ్యాగ్ నుంచి ఇద్దరు కిలాడీ లేడీలు ఎంతో చాకచక్యంగా 15 తులాల బంగారు ఆభరణాలను దొంగలించి తప్పించుకునే ప్రయత్నం చేశారు. అయితే బాధితుల ఫిర్యాదు మేరకు స్పందించిన పెందుర్తి క్రైమ్ పోలీసులు దొంగలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చారు. పెందుర్తి క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ సల్మాన్ బేక్ చెప్పిన వివరాలు ప్రకారం పెందుర్తి నుంచి వేపగుంట మీదుగా వెళుతున్న ఒక మహిళ వారి కుటుంబ సభ్యులతో కాశీ ప్రయాణం చేయవలసి ఉండగా ఇంట్లో ఉన్న బంగారాన్ని తమ బంధువుల ఇంట్లో దాచిపెట్టుకుందామని సుమారు 15 తులాలు బంగారం హ్యాండ్ బ్యాగులో పెట్టుకొని శుక్రవారం ఆటోలో వెళ్తుండగా వేపగుంట సమీపంలో ఇద్దరు కిలాడి మహిళలు హ్యాండ్ బ్యాగ్ నుంచి తెలివిగా బంగారాన్ని కొట్టేశారు. కొంత దూరం వెళ్ళాక బ్యాగులో చూసుకునేసరికి బంగారం లేకపోవడంతో బాధితురాలు పెందుర్తి క్రైమ్ పోలీసులును ఆశ్రయించారు. చోరీ జరిగిన తీరును బట్టి పోలీసులు కొంతమంది మహిళల ఫోటోలు చూపించగా కిలాడి లేడీలను బాధితురాలు గుర్తు పట్టారు. కొత్తవలస ప్రాంతానికి చెందిన రాజా థియేటర్ బ్యాక్ సైడ్ గల కాలనీకి చెందిన మహిళలుగా గుర్తించి వారిని స్టేషన్‌కి తీసుకువచ్చిన పోలీసులు తమదైన స్టైల్‌లో విచారించగా బంగారాన్ని దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ సల్మాన్ బేకు, హెడ్ కానిస్టేబుల్ సూర్య నాయుడులను ఉన్నతాధికారులు అభినందించారు.

సచివాలయాలను డీఎల్‌డీఓ తనిఖీ

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: మండలంలో సచివాలయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని డీఎల్‌డీవో (డివిజన్ లెవెల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) మంజువాణి సూచించారు. శుక్రవారం పోతిరెడ్డిపాలెం, పులపర్తి గ్రామ సచివాలయాలను ఆమె సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎబి పిఎమ్జెఎవై కార్డు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఒక్కో సచివాలయంకు 400 కార్డులను పూర్తి చేయాలని కాబట్టి వారి లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలన్నారు. సచివాలయాల్లో ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన పెంచాలని అన్నారు. ఆర్బీకేల్లో సేవలను రైతులను అడిగి తెలుసుకుని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం సచివాలయ సిబ్బందికి సమకూర్చిన యూనిఫామ్ ధరించని ఉద్యోగస్తులకు రోజుకు రూ.500లు అపరాధ రుసుం వసూలు చేయాలని అన్నారు. తమకు నిర్దేశించిన సమయాలకు ఉద్యోగస్తులు కార్యాలయానికి హాజరవ్వడం లేదని ఆమెకు ఫిర్యాదు వచ్చిందని అలా వారంలో మూడు సార్లు ఆలస్యంగా వచ్చిన వారికి ఒక సాధారణ సెలవు రద్దు చేస్తూ మరలా ఆలస్యంగా వచ్చినట్లయితే జీతంలో కూడా కోత విధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పలనాయుడు, జెఈ సోమశేఖర్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టే దిశగా అవగాహన

విశాలాంధ్ర - దేవరాపల్లి: దేవరాపల్లి మండల ప్రధాన కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జిల్లా సీడ్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ ఉషారాణి ఆద్వర్యంలో స్థానిక సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం.సంధ్యారాణితో కలిసి బాల్యవివాహాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల రహిత దేశంగా మన దేశాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి ఆడపిల్లల తల్లిదండ్రులు సహకరించాలని, ఇందుకు విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు బాల్యవివాహాలు అరికట్టే దిశగా అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆన్లైన్‌లో వచ్చినటువంటి తెలియని వెబ్ సైట్‌లను ఓపెన్ చేయకూడదని వివరించారు. మెరుగైన సమాజం, రాజ్యాంగ విలువలు, గురువులు నేర్పించిన విద్యతోనే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, ఈ దిశగా ప్రతి విద్యార్థి పయనించినట్లైయితే మెరుగైన సమాజం, చక్కటి సంస్కృతి సాంప్రదాయాలు ఆ విద్యార్థులకు ఉత్తమ చదువుతోపాటు ఇవి అలం కరణగా ఉంటాయన్నారు.

ఇలా ఉత్తమ విద్యార్థిగా ప్రతి విద్యార్థి తీర్చిదిద్దబడాలని, అందుకు విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా నడుచుకోవాలని ఆ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - అరకులోయ: మండలంలోని ఇరగాయి పంచాయతీ బొందుగూడ గ్రామంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు విశాఖ ఐ హాస్పటల్ ట్రస్టు సాయి కృష్ణ కుమార్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా పాడేరు శాఖ నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో 21 గ్రామ ప్రజలు కంటి చూపు కనిపించని వాళ్ళు ఈ కంటి వైద్య శిబిరంలో హాజరై వైద్యం చేయించుకొన్నట్లు వారు తెలిపారు.

సుమారుగా 60 మందికి పరీక్షలు చేయగా 11 మందిని కంటి ఆపరేషన్ చేయాలని సాయి కృష్ణ కుమార్ సూచించారు. ఆపరేషన్ అయ్యే వారికి ఉచితంగా విశాఖ కంటి హాస్పటల్ నందు ఆపరేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ వాలంటీర్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా జీవనధార కొండ దావీదురాజు, జిల్లా కోఆర్డినేటర్ లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను నియమించాలి

విశాలాంధ్ర - అరకులోయ: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో అధ్యాప కులను నియమించాలని శుక్రవారం ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ సంద ర్భంగా స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఐసుబాబు మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అధ్యాప కులను నియమించడానికి కృషి చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. కళాశాల ప్రారంభమై 6 నెలలు అయినా అధ్యాపకులను నియమించ లేద న్నారు. ఒక్క ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తో కళాశాల నడుస్తుందన్నారు. గత సంవత్సరం విద్యార్థులు పోరాటాల ఫలితంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అధ్యాపకులను నియమిస్తారని 6 నెలలు ఎదురుచూసినా ఫలితం దక్కలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు శిరగం చరణ్, ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి వంతల బలరాం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకులం విద్యార్థి

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభ చాటి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఆడేందుకు స్థానం దక్కించుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం 9వ తరగతి విద్యార్థి పి.శివకుమార్ అండర్-14, ఎస్ జి ఎఫ్ కోకో పోటీలకు రాష్ట్ర క్రీడా పోటీలలో స్థానం సంపాదించాడని గురుకులం కళాశాల ప్రిన్సిపల్ కె.వి.ఎల్.నర సింహారావు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జరిగే రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలలో శివకుమార్ పాల్గొంటారని తెలిపారు. చక్కని తర్ఫీదును ఇచ్చిన క్రీడ వ్యాయామ ఉపాధ్యాయులు జి.తరుణేశ్వరరావు, ఎస్. నాగేశ్వరరావును డిసిఓ ఎస్. రూపవతి, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్. రవీంద్రనాథ్, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీనివాసరావు, గురుకులం ఉపాధ్యాయ అధ్యాపక బృందం అభినందించారు.

వైయస్సార్ సామాజిక సాధికారిక బస్సు యాత్రలో ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సుజాత

విశాలాంధ్ర - గొలుగొండ: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టా త్మకంగా తలపెట్టిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల ప్రజలందరి శ్రేయస్సే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం సాధించిన అద్భుతమైన విజయాలు వివరించేందుకు అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో ఏ.ఎల్ పురం మేజర్ పంచాయతీ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాడుగుల శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా సాగుతున్న ఈ యాత్రలో ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ఈ యొక్క బస్సుయాత్రను నడిపిస్తున్నాయని ప్రజలందరూ ఏకమై ఈ యాత్రలో భాగస్వాములు కావాలని కోరారు.

రెండో రోజు ఐసీఐడీ సదస్సులో నీటి నిల్వలపై చర్చ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఐసీఐడీ యొక్క అంతర్జాతీయ కాంగ్రెస్ నవంబర్ 2-4, 2023లో నిర్వహించ బడుతోంది. కాంగ్రెస్ రెండవ రోజు నీటిపారుదల యొక్క వివిధ అంశాలపై 12 ప్రత్యేక సెషన్‌లు 4 సైడ్ ఈవెంట్‌లను కలిగి ఉంది. ప్రధానంగా నీటిపారుదల నీరు డిమాండ్ నిర్వహణ యొక్క సరఫరా వైపు పెంపుదల గురించి ప్రస్తావించాయి. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇన్స్టిట్యూట్, ఇండియన్ నేషనల్ కమిటీ ఆన్ ఇరిగేషన్ డ్రైనేజీ ఎం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, నార్వే గ్లోబల్ ప్రత్యేక అంశాలపై ఈ 4 సైడ్ ఈవెంట్‌లను నిర్వహించాయి. కంబాల కొండ ఎకో పార్క్, ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్, సింహాచలం టెంపుల్, రిషికొండ బీచ్ మొదలైన ప్రదేశాలకు పర్యాటక గమ్యస్థానాలు, సాంస్కృతిక నిర్మాణ వారసత్వాన్ని ప్రదర్శించడం ప్రచారం చేయడం కోసం అనేక అధ్యయన పర్య టనలు, విహారయాత్రలు కూడా నిర్వహించబడుతున్నాయి.

పంచాయతీ వాటా చెల్లించిన బ్రో సంస్థ

విశాలాంధ్ర - అనంతగిరి: బొర్ర రూరల్ ఆర్గనైజేషన్ (బ్రో) అనే సంస్థ వారికి వచ్చే ఆదాయంలో 20 శాతం బొర్ర పంచాయతీకి చెల్లించాల్సి ఉన్నందున 2022 ఏప్రిల్ నెల నుండి 2023 అక్టోబరు వరకు రూ. 7,88,000లను చెక్కు రూపంలో ఐటీడీఏ పిఓ, ఎంపిడిఓల చేతుల మీదుగా సర్పంచ్ జన్ని అప్పా రావుకు అంద జేశారు. వివరాల్లోకి వెళితే గతంలో బొర్ర గుహలు నుంచి కటిక జలపాతం వరకూ పర్యాటకుల సందర్శన నిమిత్తం బ్రో సంస్థకు 40 వాహనాలకు ఐటీడీఏ అనుమతి ఇచ్చింది. నిబంధనల మేరకు వారికి వచ్చే ఆదాయంలో 20 శాతం పంచాయతీకి చెల్లించాలని నిబంధన విధించారు.

ఆ మేరకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్ర మంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ వి.అభిషేక్, ఎంపీడీఓ శ్రీ హర్షిత్, ఎంపీటీసీ అరుణ, సర్పంచ్ జన్ని అప్పారావు, బ్రో సంస్థ అధ్యక్షుడు ఆర్.రవి, సభ్యులు అభి, ప్రేమ్, నవీన్, ఫీష అధ్యక్షుడు డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బ్రాండ్లు మీవే...కల్తీ మద్యం మీదే...

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: టీడీపీ హయాంలో మద్యం కుంభ కోణం అంటూ చంద్రబాబుపై కేసు పెట్టడాన్ని మించిన కామెడీ ఏదైనా వుంటుందా అని రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్ అన్నారు. యలమంచిలి టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మద్య నిషేధం హామీతో అధికార ంలోకి వచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రపంచంలో ఎక్కడ దొరకని బ్రాండ్లను తీసుకొచ్చి దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాలను దెబ్బ తీశారని విమర్శించారు. దాదాపు 30 వేల మంది ప్రాణాలు తీసి మహిళల మాంగళ్యాలు తెంచా రన్నారు. చంద్రబాబును ప్రజల్లో వుండనివ్వకుండా చేయడమే లక్ష్యంగా తప్పుడు కేసు పెట్టారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారన్న కక్షతో మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై కేసు నమోదు చేశారు. రాష్ట్రంలో బిసిలను అణిచి వేయడమే లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారన్నారు. బీసీ వర్గాలపై దాడులు, దౌర్జన్యాలతో అణిచి వేయాలని ప్రయిత్నిస్తున్నారన్నారు.

కార్మికులకు డస్ట్ అలవెన్స్ అమలు చేయాలి

విశాలాంధ్ర - పరవాడ: డస్ట్ అలవెన్స్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద నిరసనకు దిగారు. అగ్రిమెంట్ చేసి మూడు నెలలు కావస్తున్న అమలు చేయకపోవడం దుర్మార్గం అని వెంటనే ఈ నెల జీతాలతో అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీపీసీ యాజమాన్యం రెండు సంవత్సరాల పోరాడితే ఎట్టకేలకు అగ్రిమెంట్ చేసిందని, అలా అగ్రిమెంట్ చేసి మూడు నెలలు కావస్తున్నా నేటికీ అలవెన్స్ అమలు చేయకపోవడం అన్యాయమ న్నారు. వెంటనే వేతనాలతో అలవెన్స్ కలిపి ఇవ్వా లని డిమాండ్ చేశారు. సంస్థ లోగోతో కూడిన ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. వైద్య పరీక్షలు పేరుతో కార్మికులను విధుల నుండి తొలగించడం దు ర్మార్గం అన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మి కులు చెల్లించే పరిహారాన్ని వెల్లడించాలని డిమాండ్ చేసారు. యూనియన్ వర్కింగ్ ప్రెసి డెంట్ పి.గోవిందరాజు, ఎం.సత్యనారాయణ రాం బాబు, శ్రీను, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - సీలేరు: వర్షాభావ పరిస్థితుల్లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జికెవీధి మండలం దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీల రైతులు అఖిలపక్షం ఆధ్వర్యంలో దారకొండలో శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లా డుతూ ఈ మూడు పంచాయతీల్లో వేసిన రాజ్ మా చిక్కుళ్లు, మినుములు వర్షాలు లేక పూర్తిగా ఎండిపోయిందన్నారు. పంటలు పండక రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి మాట్లా డుతూ ఒక్కొక్క రైతు సుమారు 10వేల నుండి 2లక్షల వరకు పెట్టుబడి పెట్టారని, పెట్టిన పెట్టు బడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కావున పంట నష్టపోయిన ఒక్కో రైతుకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం దారకొండ వీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతురాజు, కృష్ణారావు, గోవిందరాజు, ముర్ల నారాయణరావు, తిరుపల్లి మన్మధ, కాంగ్రెస్ నాయకులు మల్లు దొర, కర్రి రాంబాబు, అల్లం రాజు, సిపిఐ నాయకులు మర్కరాజు, రైతులు పాల్గొన్నారు.

మధుమేహ రోగుల కోసం డాక్టర్ రెడ్డీస్ 'సెలెవిడా వెల్‌నెస్'

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గ్లోబల్ ఫార్మా స్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, నేడు తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ స్వాస్ వెల్‌నెస్ లిమిటెడ్ ద్వారా మధుమేహ రోగుల కోసం తన మొదటి డైరెక్ట్-టు-కన్స్యూమర్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ 'సెలెవిడా వెల్‌నెస్'ని ప్రారంభించామని ప్రకటించింది. టైప్ 2 డయాబెటిక్, ప్రీ-డయాబెటిక్ వ్యక్తుల కోసం వ్యక్తిగతీకరించిన డయాబెటిక్ సంరక్షణ అందించేందుకు 'సెలెవిడా వెల్‌నెస్' ఒన్-స్టాప్ పరిష్కారంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందని ఎం.వి. బ్రాండెడ్ మార్కెట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణ చెప్పారు. డయాబెటిక్ రోగి రోజువారీ పోషకాహార అవసరాన్ని చూసుకునే మరియు అదే సమయంలో రోజులో మొత్తం పూర్తి సందర్భానికి గలిన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను అందించేందుకు వెబ్‌సైట్ సెలెవిడా శ్రేణి ఉత్పత్తులను, అలాగే ఇతర థర్డ్ పార్టీ బ్రాండ్‌లు అంటే, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్, పానీయాలు, భోజనం రీప్లేస్‌మెంట్ మొదలైన వాటిని హోస్ట్ చేస్తుందన్నారు. ఉత్పత్తులు వాటి పోషక కూర్పుపై కఠోరమైన శ్రద్ధతో కూడిన అధ్యయనంతో, కఠినమైన ఉత్పత్తి ఎంపిక ప్రక్రియ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉంచుతారని, వెబ్‌సైట్‌లో పేర్కొన్న ఉత్పత్తులను ప్రస్తుతం భారతదేశం వ్యాప్తంగా 18,000 కన్నా ఎక్కువ పిన్ కోడ్‌లకు సేవలు అందించనున్నామని చెప్పారు.

ఆదివాసీల హక్కుల రక్షణ చట్టాల పరిరక్షణ కోసమే సీపీఎం ప్రచార బేరి బస్సు యాత్ర

విశాలాంధ్ర - చింతపల్లి: ఆదివాసీల హక్కుల రక్షణ కోసం - గిరిజన చట్టాల అమలు కోసమే ప్రజా రక్షణ ప్రచార బేరి బస్సు యాత్రను సిపిఎం పార్టీ నిర్వహించ తలపెట్టిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. ప్రజా రక్షణ ప్రచార బేరి బస్సు యాత్ర పాడేరు మీదుగా శుక్రవారం సాయంత్రం చింతపల్లి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్, పాంగి ధనుంజయ్ తదితరులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గడచిన కొన్నేళ్లుగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో ఈ ప్రాంత గిరిజనుల భూములపై కన్నేసాయన్నారు. 1/70, పీసా చట్టాల్ని తుంగలో తొక్కే ప్రయత్నాలు ఏకపక్ష నిర్ణయాలతో భూములను కార్పొరేట్ దిగజాలకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సుబ్బారావు, అప్పలనరస, తిరుపతి, భవాని, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పైలా ఆర్థికసాయం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని మంచాలగదబూరు గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ నగుదు తాతబాబు పెదకర్మకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు హాజరై తాతబాబు కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి సన్యాసినాయుడు, రెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 9 వరకు ఓటర్ల నమోదు స్వీకరణ

విశాలాంధ్ర - మాకవరపాలెం: ఓటర్ నమోదుకు డిసెంబర్ 9వ తేదీ వరకు సమయం ఉన్నదని ఆర్డీవో జయరామ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ భవనంలో బిఎల్ఓలతో ఆర్డీవో జయరాం సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఓటు హక్కు పొందని అర్హులైన వారి నుంచి నూతన ఓటర్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ ఎం.వి.ప్రసాద్‌రావు, ఇన్చార్జ్ ఎంపీడీవో సీతామహలక్ష్మి, డీటీ శంకర్రావు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో సచివాలయ ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారని దీనిలో పర్యవేక్షణ లోపం ఉందని నిర్లక్ష్యం చేసిన లింగంపేట సచివాలయం ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆర్టిఐ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. లింగంపేట సచివాలయంలో గురువారం జరిగిన సంఘ టనతో ఆ ఉద్యోగులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో తెలుస్తుంది అన్నారు. తక్షణమే సచివాల ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి లక్ష్యం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు కంపరపాలెం 459 సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బందారు వరలక్ష్మి, కంపర రామకృష్ణ, అట్ట శంకర్, కంపర సత్తిబాబు, కంపర కోటీశ్వరరావు, కంపర రాజ్యలక్ష్మి, దవల మోహన్, బలిరెడ్డి నాగేశ్వరరావు, నీలాపు మహాలక్ష్మి రెడ్డి, కంపర శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

పలు రైళ్ళు రద్దు...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం నుండి వెళ్లాల్సిన పలు రైళ్లను వాల్తేర్ రైల్వే డివిజన్ పరిధిలో రద్దు చేశారు. రైలు నెంబర్ 08504 - 03 విశాఖపట్నం - రాయగడ ఫాస్ట్ పాసింజర్ ఈనెల 5వ తేదీ వరకు రద్దు చేశారు. 08546 రైల్ నెంబర్ గల విశాఖపట్నం - కోరాపుట్ పాసింజర్‌లో ఈనెల 6 తేదీ వరకు రద్దు చేశారు. 18512 నెంబర్ గల రైలు బండి విశాఖపట్నం - కోరాపుట్ ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్‌ను 7వ తేదీ వరకు రద్దు చేశారు. 17243 గుంటూరు - రాయగడ ఎక్స్ ప్రెస్ రైలును ఈనెల ఆరో తేదీ వరకు విజయనగరం వరకే నడుపుతున్నట్లు తెలిపారు.

మర్చంట్ క్యూఆర్ కోడ్ చెల్లింపులు ప్రకటించిన ఐసిఐసిఐ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: డిజిటల్ రూపీ బై ఐసిఐసిఐ బ్యాంక్' పేరుతో బ్యాంక్ డిజిటల్ రూపాయి యాప్‌ని ఉపయోగించడం ద్వారా లక్షలాది మంది ఖాతాదారులు ఏ మర్చంట్ క్యూఆర్ కోడ్‌కు అయినా చెల్లింపుల చేసే అవకాశం కల్పించినట్లు ఐసిఐసిఐ బ్యాంక్ వెల్లడించింది. బ్యాంక్ తమ డిజిటల్ రూపీ యాప్ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ఇంటర్‌ఆపరేబుల్ చేయడం ద్వారా దీన్ని సాధ్యం చేసింది. ఈ ఇంటిగ్రేషన్‌తో కస్టమర్‌లు, మర్చంట్ అవుట్‌లెట్‌లలో ఇప్పటికే అమలులో ఉన్న యూపీఐ క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయడానికి, డిజిటల్ రూపీ యాప్ ద్వారా చెల్లించడానికి తగిన అవకాశం ఇస్తుంది. అదే సమయంలో వ్యాపారులు తమ ప్రస్తుత యూపీఐ క్యూ ఆర్ కోడ్‌పై డిజిటల్ రూపాయి చెల్లింపులను అంగీకరించడానికి ఇది సహాయపడుతుంది. తప్పనిసరి ఆన్-బోర్డింగ్ ప్రక్రియ అవసరాన్ని సైతం తొలగిస్తుంది. ఐసిఐసిఐ బ్యాంక్ తమ డిజిటల్ రూపీ యాప్‌లో యూపీఐ ఇంటర్‌పెరా బిలిటీని పరిచయం చేయడం వినియోగదారులకు సౌలభ్యం సౌకర్యాన్ని అందిస్తుంది.

మసాలా మిక్స్‌ను లాంచ్ చేసిన ఐటిసి ఆశీర్వాద్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాలలో సుగంధ ద్రవ్యాల విభాగంలో ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటైన ఆశీర్వాద్ స్పైసెస్, తన తాజా సమర్పణగా ఆశీర్వాద్ మసాలా కారం అందిస్తుంది. ప్రతి వంటగదిలో రుచి, సౌలభ్యాలను పునర్నిర్వచించే విధంగా బహు ఉపయోగాల మసాలా మిక్స్‌ను పరిచయం చేస్తోంది. వారసత్వం, ఆధునికత మధ్య అంతరాన్ని తగ్గించే సంప్రదాయ సుగంధ ద్రవ్యాల యొక్క అసాధారణమైన కలయికగా ఈ సమున్నతమైన ఆంధ్రా మసాలా మిక్స్ రూపొందింది. మసాలా కారం ఇంట్లో తయారుచేసిన ఆహారం యొక్క రుచిని కాపాడుతూనే, భోజనం రుచిని పెంచుతుందని మీకు హామీ అందిస్తుంది. ఆంధ్రా వంటల వారసత్వం, తెలుగువారి గృహాలలో 'కూర కారం' సృష్టించే కాలాతీత సంప్రదాయం నుండి స్ఫూర్తిదుతూ ఐటిసి ఆశీర్వాద్ స్పైసెస్ నేటి వంటశాలల డిమాండ్‌లకు అనుగుణంగా మసాలా కారానికి కొత్త శోభను అందిస్తున్నాయనీ ఐటీసీ లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పీయూష్ మిశ్రా చెప్పారు.

అవగాహన ద్వారానే బాల్య వివాహాలు దూరం

విశాలాంధ్ర - చింతపల్లి: విద్యార్థినిలకు విద్యతో పాటు సమాజంలో చోటు చేసుకుంటున్న బాల్యవివాహాలు వాటి వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగించవలసిన బాధ్యత ఐసిడిఎస్ సిబ్బందితోపాటు, అంగన్వాడీలు, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయినిలపై ఉందని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సూర్యలక్ష్మి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఆమె ముందుగా అన్నవరం పంచాయతీలోని సోమవరం, అన్నవరం గ్రామాలలో అంగన్వాడి సెంటర్లను, అదేవిధంగా కిన్నెర్ల, రవ్ రింతాడ అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి రికార్డులు పరిశీలించారు. అదే క్రమంలో తల్లుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఐసిడిఎస్ కు సంబంధించిన గర్భిణీలు, పిల్లల బరువులను తూసే తూనిక యంత్రాలను అంగన్వాడీలకు పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే స్థానిక గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో విద్యార్థినులతో సమావేశమైన ఆమె బాల్య వివాహాలపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక చిల్డ్రన్స్ హెూమ్ (బాలసదనం) వసతి గృహాన్ని సందర్శించి అక్కడ చదివే విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో అవగాహన లేని వారు బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్నారని, బాల్య వివాహాల వలన కుటుంబాలలో అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని, ఇటువంటి వాటిని అవగాహనతోనే నియంత్రించాలని అన్నారు.

అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, శిశువులు వ్యాధి నిరోధక శక్తి కలిగినవారీగా జీవించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రమణి, ఏ సిడిపిఓ రామలక్ష్మి, బాలికల ఆశ్రమ వసతిగృహ అధికారిని నూక రత్నం, ప్రధానోపాధ్యాయుడు కొండలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, గౌరీ, అప్పలనరస, బాలసదనం వసతి గృహ అధికారిని సిహెచ్ వరలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయా అంగన్వాడీల, వసతి గృహాల విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న ఏపీ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల విశాఖలో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరుకు ఆమోదముద్ర వేయడాన్ని విశాఖలో జర్నలిస్టులు స్వాగతించారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం విశాఖలో జర్నలిస్టులు అందరూ కేక్ కట్ చేసి థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. విధి విధానాలను త్వరగా రూపొందించి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు ఆర్.రామచంద్రరావు, సాక్షి బ్యూరో రాఘవేందర్ రెడ్డి, విశాలాంధ్ర బ్యూరో పి.రామకృష్ణ, విజన్ పత్రిక బ్యూరో రవికాంత్, హెచ్ఎంటీవీ బ్యూరో అనురాధ, 10 టీవీ బ్యూరో జార్జ్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖ ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్, సహాయ కార్యదర్శి గోగుల శ్రీనివాసరావు, విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ జర్నలిస్ట్ గౌరవ అధ్యక్షులు జి జనార్ధన్ రావు, సలహాదారులు ధవలేశ్వరం రవికుమార్, సహాయ కార్యదర్శి శివప్రసాద్, ఉపాధ్యక్షులు డి మురలీకృష్ణ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు బొల్లం కోటేశ్వరరావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు గంటల ప్రసాద్ , కమాలుద్దీన్ మౌలానా, సీనియర్ జర్నలిస్టు ఎస్ వి. బి. కుమార్, ఈశ్వర్ రెడ్డి, పీటర్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు, జరిమానా

విశాలాంధ్ర - రాంబిల్లి: భార్యను భర్త హత్య చేసిన కేసులో రాంబిల్లి మండలం ధార భోగాపురం గ్రామానికి చెందిన అప్పికొండ నాగ ధర్మలింగం మహేష్‌కు జీవిత ఖైదు విధిస్తూ విశాఖపట్నం 4వ ఎ. డి.జె.కోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చారు. ఈ హత్య కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

నేరస్తుడు నాగధర్మలింగం మహేష్(42)కు నాగమణి అనే మహిళతో 2006వ సంవత్సరంలో పెళ్లి కాగా 2008లో మృతురాలు అన్నయ్య పెళ్లికి వచ్చిన కట్నం డబ్బులను అత్తమామలను అడిగి అదనపు కట్నంగా తెమ్మని మృతురాలిని వేధించే వారు. ఈ విషయాన్ని మృతురాలు తన తల్లిదండ్రులకు చెప్పగా వారిదగ్గర డబ్బుల్లేకపోవడంతో సర్దుకుపోవాలని చెప్పేవారు. అంతే కాకుండా రెండేళ్ళైనా పిల్లలు లేకపోవడంతో మానసికంగా, శారీరకంగా వేధించే వారు. 2009 జనవరి 1వ తేదీన తన ఇంట్లో మధ్యాహ్నం 3:30 గంటలకు తాను ఇంట్లో ఉండిపోయి భార్యకు పిల్లలు కలగలేదని, అదనపు కట్నం తేలేదని ఆమెతో గొడవ పడ్డాడు. అనంతరం భార్యను చంపాలనే ఉద్దేశ్యంతో టీ పెట్టమని చెప్పి వంట గదిలోకి వెళ్లిన వెంటనే తలుపు గెడపెట్టి మృతురాలిపై లాంతరు కిరోసిన్ తలపై పోసి నిప్పంటించి, తనపై కూడా కిరోసిన్ చల్లుకున్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయలైన నాగమణిని ముందుగా అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి కేజీహెచ్ కి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 2009 జనవరి 3న మరణించింది. ఈ ఘటనపై రాంబిల్లి పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 2/2009తో జనవరి 1,2009న నమోదైన కేసును నర్సీపట్నం సబ్ డివిజన్ ఏఎస్పీ డా.నవీన్ గులాటి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని కోర్టులో అభియోగ పత్రాలు దాఖలు చేయగా, 4వ ఏ.డీ.జె కోర్టు, విశాఖపట్నం ముద్దాయి అప్పికొండ నాగధర్మలింగం మహేష్‌కి 10 సం.లు జైలు శిక్ష విధించింది. అనంతరం ముద్దాయి శిక్ష తగ్గించమని హై కోర్టుకి అప్పీలు చేసుకోగా, హైకోర్టు మరలా 4వ ఏ.డీ.జె కోర్టు వారికి 304(ఎ) ఐపిసికి బదులు 302 ఐపిసి సెక్షన్ కింద మరలా విచారణ చేయమని ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ పూర్తి అయిన తరువాత న్యాయమూర్తి ఎం.శ్రీహరి ముద్దాయి అప్పికొండ నాగ ధర్మలింగం మహేష్‌కి జీవిత ఖైదు, రూ.2,500/- జరిమానా విధించారు. జరిమానా కట్టని పక్షంలో 15 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ కె.విమురలీకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ కేసులో పోలీసు వారి తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండీ.బర్కత్ ఆలీ ఖాన్ వాదనలు వినిపించగా జిల్లా ఎస్పీ కె.వి.మురలీకృష్ణ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి,సి.ఎం.ఎస్ ఎస్సై రమణయ్య ప్రత్యేక చర్యలు చేపట్టారని, రాంబిల్లి పోలీసులు, కోర్టు మానిటరింగ్ సెల్ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని జిల్లా ఎస్పీ కె.వి.మురలీకృష్ణ అభినందించారు.

హెచ్ఎం ఆదేశాలకు కోపం తెచ్చుకుని సెల్‌ఫోన్ దాచిన టీచర్

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: ప్రస్తుత సమాజంలో పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులు చాలా చిన్న చిన్న విషయాలకు కోపోద్రిక్తుల వుతున్న తరుణంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకేమి తాము తీసిపోమంటూ కోపానికి గురవుతున్నారు. శుక్రవారం ఇలాంటి సంఘటనే యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది.ఆ పాఠశాల హెచ్ ఎం ఇచ్చిన ఆదేశాలకు కోపం తెచ్చుకున్న సైన్సు ఉపాధ్యాయుడు ఆ హెచ్ ఎమ్ సెల్ ఫోన్ దాచేశారు. దీనిపై పాఠశాల హెచ్ ఎం తో విశాలాంధ్ర రిపోర్టర్ ఫోన్ లో మాట్లాడగా ఉదయం ప్రార్థన తర్వాత పాఠశాలలో సైన్స్ బోధిస్తున్న సైన్సు ఉపాధ్యాయుడు,ఉపాధ్యాయురాలుని పిలిపించి, ఈనెల ఏడవ తారీఖున సైన్స్ ఫెయిర్ ఉన్నదని దానికి సంబంధించి నమూనాలను తయారు చేయాలని లేదంటే డీఈవో కోప్పడతారని చెప్పారన్నారు ఆ మాటలకి కోపం తెచ్చుకుని, మనసులో పెట్టుకున్న ఉపాధ్యాయుడు మధ్యాహ్నం భోజనం సమయంలో హెచ్ఎం భోజనం చేస్తున్నప్పుడు వెనక్కి తిరిగి ఉండడంతో ఆయన టేబుల్ మీద పెట్టిన సెల్ ఫోనును తీసేసారన్నారు. భోజనం చేసిన అనంతరం సెల్ ఫోన్ కనిపించకపోవడంతో ఉపాధ్యాయులందరినీ అడగగా ఎవరు తీయలేదని చెప్పారన్నారు.దీనితో పాఠశాలలో పనిచేస్తున్న స్థానిక ఉపాధ్యాయులు రమణ పోలీసులను పిలిపించి వారితో అడిగిస్తే వెంకటేష్ అనే సైన్స్ ఉపాధ్యాయుడు హెచ్ ఎం భోజన చేస్తున్న సమయంలో రిజిస్టర్ లో సంతకం పెట్టడానికి వచ్చి అక్కడ ఉన్న సెల్ ఫోన్ ని తీసుకుని వెళ్ళిపోయి వేరెక్కడో పెట్టేశానని తదుపరి ఒప్పుకున్నారన్నారు.హెచ్ ఎం మాట్లాడుతూ స్కూల్ కి సంబంధించిన విషయం కనుక గోప్యంగా ఉంచాలని కోరారు. ఈ విషయంపై రూరల్ ఎస్సై కె.సన్నిబాబును ఫోన్ లైన్ లో వివరణ కోరగా తమకి ఏ కంప్లైంట్ రాలేదని తానే కానిస్టేబుల్ ను పంపలేదన్నారు.ఏది ఏమైనా ప్రస్తుతం విద్యార్థులు అతి తొందరగా కోపం తెచ్చుకుంటూ తామేం చేస్తున్నామో కూడా తెలియని పరిస్థితుల్లో ఉపాధ్యాయులు కూడా కోపాన్ని తమాయించుకుని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

రైతు బజార్‌కి నోచుకోని మార్కెట్

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం జంక్షన్ సమీపంలో రైతు బజార్ ఏర్పాటు చేసి కాయగూరలు నిత్యావసర సరుకులు అమ్మే విధంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు భీమిలి శాసన సభ్యులను అనేకసార్లు మొరపెట్టుకున్నా నేటికి కలగానే మిగిలిపోయిందని ఐద్వా నాయకురాలు కే.నాగరాణి పేర్కొన్నారు. ఆనందపురం పూల మార్కెట్ కాయ గూరల మార్కెట్‌కు ఉత్తరాంధ్రలోని మంచి పేరు ఉంది. అయితే నిత్యావసర సరుకులు, కాయ గూరలు మాత్రం సిటీలో రేట్లు కన్నా దారుణంగా ఉన్నాయి. ఇక్కడ పంటలు పండిస్తున్న రైతులు కూడా కాయగూరలు కొనుక్కోవడానికి భయపడవలసిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో కాయ గూరలు పండిస్తారనే మాటే గాని కొనుక్కు తినే వారికి ధరలు మాత్రం అధికంగా ఉంటున్నాయి. ఈ ప్రాంతంలో రైతు బజార్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాయగూరలు నిత్యావసర సరుకులు అందించినట్లయితే సామాన్య ప్రజానీకానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రైతుబజార్లు ఏర్పాటు చేయడానికి శాసనసభ్యులు చొరవ చూపి ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారని ఆమె పేర్కొన్నారు.

పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్ర ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో తులసి కళ్యాణ మండపంలో మండల వైసీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు అధ్యక్షతన రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం అనే కార్యక్రమంపై విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పార్టీ ఆదేశాల మేరకు మండల స్థాయి నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈనెల 9వ తేదీ నుండి జరిగే పార్టీ కార్యక్రమాలకు మండల పార్టీ ఆధ్వర్యంలో అందరూ వెళ్లి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం పథకాలను వివరించాలన్నారు. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు గ్రామాల్లోని ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ చెప్పిన విషయాలను తీసుకెళ్లి మంచి పేరు తీసుకొచ్చేందుకు అందరూ కలిసి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ ఎన్నికల పరిశీలకుడు తిప్పల గురుమూర్తి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డివి సున్నారాయణ రాజు జడ్పిటిసి కాకర దేవి, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ సందీప్, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, సీరం నరసిం హమూర్తి, కసింకోట నీలాద్రి రావు, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరపాలి

విశాలాంధ్ర - రంపచోడవరం/గంగవరం: ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యను బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గంగవరం మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు ఉపాధ్యాయులు విద్యను బోధించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని ఆయన అన్నారు. స్టోర్ రూమ్ పరిశీలించి ఈ నిత్యవసర వస్తువులు ఏ ఏ ఉన్నవి రిజిస్టర్ లను పరిశీలించారు. సిలబస్ తరగతులకు సంబంధించినవి సకాలంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. గంగవరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, కొంతమంది మహిళలలతో ఆరోగ్య కేంద్రంలో ఏ విధంగా వైద్య సేవలు ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు మందులు అందజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీమన్నా రాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, వెలుగు ఏపీడి ఎ.శ్రీనివాసరావు, ఏపీఎం జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల ఘాట్ రోడ్డు జంక్షన్‌లో గురువారం వైసిపి నిర్వహించిన బహిరంగ సభకు వచ్చి ప్రమాదానికి గురైన గిరిజనులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇ.నరసింహమూర్తి డిమాండ్ చేసారు. శుక్రవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. వి.మాడుగుల మండలంలో ఆవురువాడ పంచాయతీలో పెద్ద గోత్రిగెడ్డ గ్రామస్తులు వైసిపి బస్సుయాత్ర మీటింగ్‌కు బలరా బండితో రావడం జరిగిందని తిరిగి వెళ్ళేటప్పుడు ఏ.వీరనారాయణం దగ్గరలో కరెంటు స్తంభానికి బలేరా ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలతో పాటు చేతులు వేళ్ళు మొక్కలై క్రిందకు పడి పోయాయని, గాయాలతో వీరు కోలుకోవడానికి సమయం పడుతుందని వీరిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెరుగైన వైద్యంతో పాటు కోలుకోనే వరకు ప్రభుత మే ఆదుకోవాలని డిమాండ్ చేసారు. కిలంబోయిన రాజులమ్మ భర్త రాజబాబు (48), దిద్దిన లక్ష్మీ భర్త రాజు(26), కోప్పల దేవుడమ్మ భర్త దేముడు (40) తీవ్ర గాయాలయ్యాయని ప్రస్తుతం కేజీహెచ్‌లో వైద్యం చేయించుకుంటున్నారన్నారు.

ట్రైకార్ రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించండి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: ట్రైకార్ సంస్థ నుండి వివిధ రకాల యూనిట్లు నెలకొల్పడానికి తీసుకున్న రుణాలను లబ్ధిదారుల సకాలంలో తిరిగి చెల్లించాలని ట్రైకార్ డిజిఎం కేఎస్ ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం పాడేరు, పెదబయలు మండలాల్లో పర్యటించి ట్రైకార్ ఆధ్వర్యంలో మంజూరు చేసిన యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ యూనిట్ ఇవ్వడం ద్వారా ఏ విధంగా లబ్ధి చేకూరింది జీవన ప్రమాణాలు ఏమైనా మార్పులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇప్పటివరకు ఎంత కట్టారు ?ఎంత కట్టాలని ? ఆరా తీశారు. అనంతరం పెదబయలు గ్రామంలో ఉన్నా భారత గ్యాస్ ఏజెన్సీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాఫీ ఏ.డి అశోక్, షెడ్యూల్ ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్)ఐ.టి.డి.ఏ., సిబ్బంది ఎస్.సీతారా మయ్య, వంతల లక్ష్మయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే రావాలి

విశాలాంధ్ర - కూనవరం: ప్రజలకు మంచి జరగాలంటే మళ్ళీ జగనే రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని జెసిఎస్ మండల ఇన్చార్జి ఆవుల మరియాదాస్, ఎంపీపీ పాయం రంగమ్మ అన్నారు. పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ప్రజలకు మరింత సేవ చేయడానికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. వాలంటరీలు ఇంటింటికి గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, మేరు కులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దికొండ లక్ష్మీప్రసాద్, గంగాధర్, గుజ్జ బాబు, సర్పంచ్ సున్నం అభిరాం, సర్పంచ్ సోది పాపారావు, ఇంటి పూర్ణానందం, పునుగుపాటి భరతమూర్తి, జోడే లక్ష్మి, ఎలిపే రమేష్, ఎస్.కె మునాఫ్, పసుపులేటి వీరబాబు, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాగడాలతో నిరసన తెలిపిన గిరిజనులు

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండల కేంద్రంలో జగనన్న కు చెబుదాం స్పందన కార్యక్రమంలో డోలీమోతలు,కాగడలతో నిరసన తెలిపిన ప్రజలు నిరసన తెలిపారు. అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు జగనన్న స్పందన నోడల్ అధికారులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్,జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ లతో మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలే కాదు, అధికారుల పర్యవేక్షణ ఏళ్ల తరబడి నలుగుతున్న సమస్యలను పరిష్కారం చేయాలని బూరుగ,చినకోనేల గ్రామాల్లో గిరిజనుల భూములు అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసి అన్యాక్రాంతం అయిన భూముల విషయంలో అవకతవకలకు పాల్పడిన తహశీల్దార్ సంబంధిత రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకొని అక్రమ ముట్టేషన్లు రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో.మోస్య, సిపిఎం జిల్లా నాయకులు కె.గోవిందరావు, సిపిఎం మండల కార్యదర్శి సోమెల నాగులు, గిరిజన సంఘం కార్యదర్శి జన్ని సుబ్బారావు ప్రజలు పాల్గొన్నారు.

మెడికల్ సిబ్బందికి లాంగ్ సర్వీస్ అవార్డుల ప్రధానం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ జనరల్ హాస్పటల్‌లో పలువురి సిబ్బందికి అవార్డుల ప్రధానం చేశారు. స్టీల్ ప్లాంట్‌లో 2022 సంవత్సరానికి గాను 25 సం.లు పూర్తిచేసుకున్న సిబ్బందికి విఎస్జిహెచ్ హెచ్ఓడి డాక్టర్ కె.హెచ్.ప్రకాష్, మెడికల్ జిఎం డాక్టర్ ఎపి నవీన్ కుమార్ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో జాన్సీ మేరీ, జెజీవి రత్నం, ఆకుల రవణమ్మ, శారధ, లక్ష్మీ దేవి, చంద్రన్ రూత్(స్పోర్ట్స్)లు వున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ విభాగం నుండి కర్రి ధర్మారావు, డాక్టర్ సారంగి, డాక్టర్ గిరిధర్, డాక్టర్ సుధ, మల్లేశ్వరి, కె గోపాలకృష్ణ, జెర్రిపోతుల మోహన్ కుమార్, సుందరమణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం శని, ఆదివారాలలో నిర్వహిస్తున్నామని తహశీల్దార్ మహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రెండు రోజులు కూడ అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతి ఓటరు సంబంధిత ముసాయిదాలో ఓటు ఉన్నది లేనిది తనిఖీ చేసుకోవచ్చన్నారు. అలాగే సవరణలు చేర్పులు మార్పులుకు కూడా రెండు రోజులు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. కొత్త ఓటర్లు కూడా ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేయవచ్చని ఆయన చెప్పారు. ఈ ప్రత్యేక శిబిరాన్ని మండలంలో అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

మాధవి కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కూనవరం: కోతులగుట్ట కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముచ్చిక మాధవి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జ విజయ, స్థానిక సర్పంచ్ సున్నం అభిరామ్, జే సి ఎస్ మండల ఇన్చార్జి ఆవుల మరియాదాసు ప్రభుత్వాన్ని కోరారు. మాధవి కుటుంబానికి న్యాయం చేయాలని చింతూరు ఐటీడీఏ పిఓ చైతన్య ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మృతురాలు మాధవి ఇంటిని పీవో సందర్శించి తల్లిదండ్రులను పరామర్శించారు. ఎదిగిన కూతురు మృతి చెందడంపై తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం నుండి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎంఈఓ నీలి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి శివమణికంఠ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి చంద్రబాబు ప్రధాని కావాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: 2024 ఎన్నికల్లో దేశానికి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని కావాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆకాంక్షించారు. ఈ ఆకాంక్ష కేవలం తనది మాత్రమే కాదని తెలుగు ప్రజలతోపాటు దేశవ్యాప్తంగా అత్యధిక శాతం మంది చంద్రబాబు నాయుడు దేశానికి ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. శుక్రవారం వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు దేశ ప్రధాని అయితే దేశం అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందుతుందని రామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు కి లభిస్తున్న విశేషమైన ప్రజాదరణను చూసి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతోందన్నారు.. జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సామాజిక బస్సు యాత్రకు స్పందన కరువైందన్నారు. సమావేశంలో తెలుగు దేశం పార్టీ విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు పాల్గొన్నారు.

రిపేర్ టర్న్‌అరౌండ్ టైమ్‌ని ప్రకటించిన ఒప్పో

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఒప్పో ఇండియా తన సర్వీస్ సెంటర్ 3.0తో విక్రయానంతర సేవను విప్లవాత్మకంగా మార్చింది. ఇది పికప్ మరియు డ్రాప్ సేవతో 25,000 పిన్ కోడ్లను కవర్ చేస్తూ, భారతదేశం వ్యాప్తంగా తన పరిధిని విస్తరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సాఫ్ట్వేర్ సమస్యలు, స్క్రీన్ మరియు బ్యాటరీ రీప్లేస్మెంట్, స్పీకర్ డ్యామేజ్ మరియు టచ్‌స్క్రీన్ పనిచేయకపోవడం వంటి అన్ని స్మార్ట్‌ఫోన్ రిపేర్లలో 80 శాతం శీఘ్ర 24-గంటల టర్న్ ఎరౌండ్ టైమ్‌కు హామీ ఇచ్చేందుకు ఫైన్-ట్యూన్ చేయబడిన ప్రాసెస్ సామర్థ్యాలను కూడా బ్రాండ్ కలిగి ఉంది. కస్టమర్ సర్వీస్ 3.0ను గత ఏడాది ప్రవేశపెట్టారు. ఇప్పటికే ఎంపిక చేసిన పరికరాల కోసం ఒక గంట ఆన్ సైట్ రిపేర్లు, కొత్త ఉత్పత్తి ప్రదర్శనలు, ఉచిత పికప్ మరియు డ్రాప్ మరియు రిపేర్లపై డెబిట్/క్రెడిట్ కార్డ్ ఆధారిత బ్యాంక్ ఈఎంఐ ఎంపికలు, అనేక ఇతర ప్రయోజనాలను. ఒప్పో ఇండియా అందిస్తుంది

పరిమితిని మించి ఆటోలో విద్యార్థులను ఎక్కించుకుంటే చర్యలు



విశాలాంధ్ర - పాయకరావుపేట: పరిమితికి మించి ఆటోల్లో విద్యార్థులు ఎక్కించుకొని పాఠశాలలకు తీసుకెళ్తే చర్యలు తీసుకుంటామని సీఐ పి. అప్పలరాజు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటోల్లో విద్యార్థులు తీసుకెళ్లే ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. సిఐ అప్పలరాజు మాట్లాడుతూ ఆటోలో 5గురు కన్నా ఎక్కువ మంది విద్యార్థులను ఎక్కించుకోకూడదని తెలిపారు. ఆటో డ్రైవర్ కు లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని, ఆటోకు సంబంధిత ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమించిన ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవిందరావు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.